షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ మంగళవారం 22 అక్టోబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-

# కబ్జాదారుల చెర నుండి చొప్పదండి బ్రాహ్మణి కుంట చెరువు శిఖం భూమిని కాపాడాలి.

## కబ్జాదారుల కు సహకరించిన ఇరిగేషన్ శాఖ ఏఈ రఘురామ్ డిఇ రూపులను సస్పెండ్ చేయాలి

**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు అక్టోబరు 21** కరీంనగర్ జిల్లాలోని చొప్పదండి పట్టణ కేంద్రంలో బ్రాహ్మణి కుంట కుంట (చెరువు) శిఖం భూమి చెరువు శిఖంలో 6 ఎకరాల భూమిని పట్టా చేసుకోవడానికి 4 ఎకరాలు రియల్ ఎస్టేట్ చేసుకోవడానికి అన్ని రకాలుగా కబ్జా చేసుకోవడానికి సహకరించిన ఇరిగేషన్ శాఖ ఏఈ రఘురాం డిఈ రూపులపై సమగ్ర ఎంక్వయిరీ చేసి సస్పెండ్ చేయాలనీ కబ్జాకు గురైన భూమిని కాపాడాలని రి సర్వే నిర్వహించి అన్ని రకాల ఎఫ్.టి.ఎల్ బఫర్ జోన్ నిర్ణయించి హద్దులు పెట్టాలని అప్పటి వరకు ఎలాంటి అనుమతులు ఇవ్వకూడదని జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ కు వినతి పత్రం అందజేసిన ఎఐఎఫ్ ఇవ్వడం జరిగింది. అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేసేయ్: బ్రాహ్మణ కుంట చెరువు పై రెండు రోజుల్లో సమగ్రంగా ఎంక్వయిరీ చేసి రిపోర్ట్ ఇవ్వాలని జిల్లా ఇరిగేషన్ ఆఫీసర్ గారికి ఆదేశాలు జారీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ మాట్లాడుతూ బ్రహ్మణి కుంట చెరువు శిఖం భూమిని కాపాడాలని అనేకసార్లు అధికార్లకు ఫిర్యాదు చేసిన పెడచెవిన పెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పేరుకే ప్రజావాణి తప్ప రెవిన్యూ సమస్యలపై ఇచ్చిన ఏ ఒక్కటి పరిస్కారం కావడం లేదని అన్నారు. బ్రాహ్మణి కుంట చెరువు శిఖం భూమికి ఎఫ్టిఎల్, బఫర్ జోన్ పై తప్పుడు రిపోర్టులు, హద్దులు నిర్ణయించిన ఇరిగేషన్ మరియు రెవెన్యూ అధికారులు రిపోర్టులు ఇవ్వడం ద్వారా కబ్జాదారులు రియల్ ఎస్టేట్ చేసుకోవడానికి చెరువు శిఖం భూమిని కబ్జాలు చేసి రియల్ ఎస్టేట్ గా మార్చి ప్లాట్ లు అమ్ముకుంటున్నారని అన్నారు. మరొకరు ఆరు ఎకరాలు పట్టా చేసుకున్నారని అన్నారు. ఇంత జరుగుతున్నా ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లు ఉండటం సిగ్గుచేటని విమర్శించారు. వీటన్నింటికీ సహకరించిన నీటిపారుల శాఖ కొత్తపల్లి డివిజన్ ఏఈ రఘురామ్, డీఈ రూపుల లపై సమగ్ర ఎంక్వయిరీ చేసి సస్పెండ్ చేయాలనీ డిమాండ్ చేశారు. చెరువు శిఖం భూమిని కబ్జాలా నుండి కాపాడాలని పిర్యాదు చేస్తే నీటిపారుదల శాఖ అధికారులు ఎంక్వైరీ కోసం పోయి రియల్ ఎస్టేట్ వారితో, కబ్జాదారులతో కలిసి చెరువు సీకం భూమిని పరిశీల చేయడం అనేది ఎంతవరకు కరెక్టో ప్రజలు మేధావులు ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. బ్రాహ్మణకుంట శిఖం భూమి పక్కనే పట్టా భూమి 301ని చూపుతూ దీని పక్కనే బ్రాహ్మణకుంట శిఖం భూమి సర్వేనెంబరు 300 లో ప్లాట్ల విక్రయాలను జరుపుతున్నారని నీటిపారుదల శాఖ డిఇ

ఈఈ లకు పిర్యాదు చేసిన పట్టించుకోకుండా రియల్ ఎస్టేట్ మాఫియా చేస్తున్న కబ్జాదారులతో కుమ్మక్కై ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ చెరువు శిఖంలోనే నిర్ణయించడం సిగ్గుచేటని విమర్శించారు. దీనితో పక్కనే ఉన్న సర్వే నెంబర్ 301 ఇతర సర్వే నెంబర్ల యజమానులు చెరువు శిఖం భూమిని దాదాపు నాలుగు ఎకరాల భూమిని కబ్జా చేసి పెద్ద ఎత్తున రియల్ ఎస్టేట్ చేస్తున్నారు. కుంట శిఖం భూమిలో కొంత మందికి ఆరు ఎకరాల పట్టా ఇవ్వడం అనేది దుర్మార్గమని అన్నారు. ఇచ్చిన దొంగ పట్టాల పై సమగ్ర విచారణ చేసి రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ సుధాకర్ రెడ్డి ఎస్ఈ అశోక్ కుమార్ కు కూడా ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. దీనిపై ఎంక్వైరీ చేయడం లేదని అన్నారు. చొప్పదండి పట్టణంలోని బ్రాహ్మణకుంట కుంట శిఖం భూమికి రీ సర్వే నిర్వహించి కుంట శిఖానికి హద్దులు నిర్ణయించి, ఎఫ్ టి ఎల్. బఫర్ జోన్ హద్దులు నిర్ణయించాలని చెరువు శిఖం భూముల్లో ఎవరైనా నిర్మాణాలు చేస్తే ఆ నిర్మాణాలను కూల్చివేయాలని బ్రాహ్మణి కుంట చెరువు శిఖం భూమి కబ్జాల నుండి కాపాడాలని భవిష్యత్తు తరాలకు చెరువు ఉపయోగపడే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జి. ప్రశాంత్ కుమార్ బద్రి నేత తదితరులు పాల్గొన్నారు.

# అమరులైన పోలీస్ కుటుంబాలకు రూ.కోటి పరిహారం

- దేశ ప్రజలు గుండెలపై చేయి వేసుకొని నిద్ర పోతున్నారంటే దానికి కారణం పోలీసులు
- ఎస్ఐబీ, గ్రేహౌండ్స్ లాంటి సంస్థలను ఏర్పాటు చేసి దేశానికే ఆదర్శంగా నిలబడిన తెలంగాణా
- పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి
- హాజరైన రాష్ట్ర డీజీపీ జితేందర్ పోలీస్ ఉన్నతాధికారులు
- పోలీస్ అమర వీరుల కుటుంబాలు
- శాంతిభద్రతలు కాపాడటంలో పోలీసుల కృషిని ప్రజలు గుర్తించాలి
- క్రిమినల్స్ తో ఫ్రెండ్లీ పోలీస్ ఉండొద్దు.. కఠినంగా ఉండాలి..

**హైదరాబాద్ అక్టోబర్ 21**

దేశంలోని 140 కోట్ల ప్రజలు గుండెలపై చేయి వేసుకొని నిద్ర పోతున్నారంటే దానికి కారణం పోలీసులని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా గోషామహల్ లో అమరవీరుల స్థూపానికి సీఎం రేవంత్ రెడ్డి నివాళ్లర్పించారు..అనంతరం ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో అమరులైన పోలీసులందరికి తెలంగాణ తరపున సీఎం రేవంత్ రెడ్డి.నివాళి అర్పించినట్లు తెలిపారు.. ఏ రాష్ట్రమైనా అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లాలంటే శాంతి భద్రతలు అత్యంత కీలకమన్నారు. శాంతిభద్రతలు లేని ప్రాంతంలో పెట్టుబడులు రావు.. తెలంగాణలో పోలీసులు అవసరమైతే తమ ప్రాణాలైనా వదులుతున్నారు కాని శాంతి భద్రతల్లో మాత్రం వైఫల్యం చెందకుండా కాపాడుతున్నారు.. వారికి అభినందనలు అమరులైన పోలీసుల కుటుంబాలను ప్రభుత్వాలు ఆదుకుంటాయనే విశ్వాసాన్ని ఈ కార్యక్రమం ద్వారా కల్గిస్తున్నామన్నారు. అమరులైన పోలీసులకు నివాళులర్పించడం ద్వారా - మిగతా3లో

## ఒబులాపూర్ లో హత్యకు గురైన సాయిలు భార్యతో పాటు గ్రామస్థులు బంధువుల ఆందోళన

సాయిలు హత్యకు కారణమైన నిందితులను వెంటనే అరెస్టు చేయాలి

పెట్రోల్ డబ్బా తో మృతుని భార్య బంధువులతో కలిసి ధర్నా

**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి డివిజన్ ప్రతినిధి అక్టోబరు 21** న్యాయం చేయాలని మృతుని భార్య, బంధువులు గ్రామస్థులతో కలిసి మృతుని భార్య పెట్రోల్ డబ్బా తో నిరసనకు దిగి ధర్నా చేసిన సంఘటన మెట్ పల్లి డివిజన్ కేంద్రంలో సోమవారం చోటుచేసుకుంది. జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం ఓబులాపూర్ గ్రామానికి చెందిన పల్లపు సాయిలు ను ఆదివారం తన సొంత తమ్ముడే హత్య చేసిన విషయం తెలిసిందే. అయితే మృతుడు సాయిలు ను చంపింది సాయిలు తమ్ముడితో పాటు మరో ఇద్దరు ఉన్నారని మృతుని భార్య నవ్య ఆరోపిస్తూ తమ కుటుంబానికి న్యాయం చేసే వరకు మృతదేహాన్ని తీసుకెళ్ళేది లేదని మొదట మెట్ పల్లి ప్రభుత్వ ఆసుపత్రి ముందు నిరసనకు దిగిన గ్రామస్థులు నేరుగా అక్కడి నుండి వెళ్లి అనంతరం కొత్త బస్టాండ్ ఔట్ గేట్ వద్ద జాతీయ రహదారిపై బైఠాయించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మృతుడి భార్య నవ్య మాట్లాడుతూ.. తన భర్త పల్లపు సాయిలు ను మొత్తం ముగ్గురు కలిసి పక్కా ప్రణాళిక ప్రకారమే హత్య చేశారని ఆరోపించారు. మృతుని మెడలో తులం బంగారు చైన్, రూ.40.వేల విలువగల ఒక సెల్ ఫోను పదివేల రూపాయలు లాక్కుని తన భర్త పై ఇద్దరి తమ్ముళ్లు మరో మేకల మంద యజమానితో కలిసి తన భర్త హత్యకు కారకులయ్యారని ఆరోపించారు. గతంలో భూ వివాదాలు ఉన్నాయని గ్రామ పెద్దల సమక్షంలో పంచాయతీలు జరిగాయని, పోలీస్ స్టేషన్ లో కేసు కూడా నమోదయింది అని అన్నారు. తన భర్త మృతి చెందడంతో ఇద్దరు కూతుళ్లు కు ఆధారం లేకుండా పోయిందని కన్నీరు మున్నీరయ్యారు. తన పిల్లలకు న్యాయం చేయాలని లేదంటే డీజిల్ పోసుకొని నిప్పంటించుకుని చనిపోతానని అన్నారు. అప్రమత్త మైన పోలీసులు డీజిల్ డబ్బాను లాక్కొని ఆత్మహత్య యత్నాన్ని అడ్డుకున్నారు. ఘటన స్థలానికి చేరుకున్న డిఎస్పి ఉమామహేశ్వరరావు మృతుని భార్య నవ్యతో మాట్లాడి మీ కుటుంబానికి తగిన న్యాయం చేస్తామని నిందితుల్ని కఠినంగా శిక్షిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. డీఎస్పీ వెంట సిఐ నిరంజన్ రెడ్డి ఎస్సైలు కిరణ్ కుమార్ రాజు పోలీసు సిబ్బంది ఉన్నారు.

# తెలంగాణలో బీజేపీని బలోపేతం చేయడంమే లక్ష్యం

షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి అక్టోబరు 21: నర్సంపేట నియోజకవర్గం నెక్కొండ మండలంలో తెలంగాణలో బీజేపీని బలోపేతం చేసే లక్ష్యంతో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వరంగల్ జిల్లా సభ్యత్వ ప్రముఖ్ కుసుమ సతీష్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వన్నాల వెంకటరమణ ఎమ్మెల్యే కంటెస్టెడ్ అభ్యర్థి కంభంపాటి పుల్లారావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ దేశానికి ప్రధాన సేవకుడు. దేశంలోని నూట నలభై కోట్ల ప్రజలకు నేతృత్వం వహిస్తున్నారన్నారు.విధి నిర్వహణ కోసం పగలనక రాత్రనక ప్రధాని పని చేస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ మనందరికీ ఆదర్శం. పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్నారని దేశ హితం కోసం పనిచేసే పార్టీ బీజేపీ అని కొనియాడారు. గతంలో అధికారంలో ఉన్న పార్టీనీ%ఠ% ఇప్పుడు అధికారం లో ఉన్న పార్టీనీ చూస్తున్నామని రాష్ట్ర అభివృద్ధినీ కుంటుపడేలా చేస్తున్నారని 2047 వరకు భారత్ అభివృద్ధి చెందిన దేశంగా చేయాలనే లక్ష్యంతో ప్రధాని మోడీ పని చేస్తున్నారన్నారని బిజెపి వరంగల్ జిల్లా సభ్యత్వ ప్రముఖ్ కుసుమ సతీష్ అన్నారు. ఎందుకోసం తెలంగాణ కావాలని కోరుకున్నమో అది నెరవేరాలి అంటే బీజేపీ స్థానిక ఎన్నికల్లో విజయం సాధించడం అవసరమనన్నారు. ప్రధాన మంత్రి నిర్దేశించిన ప్రణాళికకు అనుగుణంగా దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన అన్నారు. స్కాంగ్రేస్ ప్రభుత్వం పట్ల నిరాశతో ఉన్నందున ఉత్సహంగా బిజెపి పార్టీ సభ్యులు అవుతున్నారని పేర్కొన్నారు. ప్రతి పోలింగ్ బూత్‌లో సభ్యత్వ నమోదు లక్ష్యాలు వివరించి పార్టీ శ్రేణులు ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మార్గనిర్దేశం చేశారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సభ్యత్వ నమోదు ప్రక్రియ ఎంతో దోహదపడుతోందని అన్నారు. ప్రతి గ్రామానికి ప్రతి ఇంటికి వెళ్లి అన్ని వర్గాల నుంచి సభ్యత్వాలు స్వీకరించాలని ఆదేశించారు. ప్రతి పోలింగ్ బూత్ లలో సభ్యత్వ నమోదు లక్ష్యాలను వివరించి పార్టీ శ్రేణులు పెద్ద మొత్తంలో సభ్యత్వ నమోదు చేపట్టాలని అధిష్ఠానం నిర్ణయం తీసుకుందని మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షులు భానోత్ వీరన్న బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీరా శ్రీనివాస్ జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి పంజాల రాము నెక్కొండ మండల అధ్యక్షులు నాయిని అశోక్ బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలి

సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్

షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి అక్టోబరు 21: సోమవారం ప్రజావాణి సందర్భంగా కుత్బుల్లాపూర్ సర్కిల్ మునిసిపల్ కార్యాలయం ఎదురుగా సిపిఐ ఆధ్వర్యంలో గత ప్రజావాణిలో ఇచ్చిన సమస్యను పరిష్కరించలేదని ధర్నా చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరి నగర్ 127 డివిజన్ లో రోడ్డు పైకి అలాగే ఇతరుల స్థలంలో షెడ్ లు వేశారని వాటిని వెంటనే తొలగించాలని వారం క్రితం పిర్యాదు చేసినప్పటికి నేటికీ అధికారులు నేడు రేపు అంటూ తాత్సారం చెయ్యడం సిగ్గుచేటని,నిర్లక్ష్యం వీడి వెంటనే తొలగించాలని లేని పక్షంలో కదిలేది లేదని హెచ్చరించారు.

డిప్యూటీ కమిషనర్ నర్సింహులు స్పందించి ఈ రోజు తీసివేస్తామని చెప్పారు ఒక వేళ తీసివేయ్యకపోతే తిరిగి ధర్నా నిర్వహిస్తామని చెప్పి ధర్నాను విరమించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఏసురత్నం నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ హాజరు కాగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు స్వామి హరినాథ్ మండల కార్యవర్గ సభ్యులు సదానంద్ కృష్ణ శ్రీనివాస్ సహా దేవ్ రెడ్డి మాజీ కౌన్సిలర్ నర్సయ్య మండల పార్టీ నాయకులు బాబు ఇమామ్ యాకుబ్ చారీ నాగప్ప సుంకిరెడ్డి శ్రీనివాస్ ముసలయ్య రవి రాములు యాదయ్య బాలరాజ్ నర్సిరెడ్డి బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## టీచర్ ఎక్సలెన్స్ అవార్డు అందుకున్న ఉపాధ్యాయుడు గుడిమల్ల బలరాం

షణ్ముఖ వెలుగు హుజురాబాద్ ప్రతినిధి అక్టోబరు 21: అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా టీచర్ ఎక్సలేన్స్ అవార్డు-2024 కార్యక్రమాన్ని హైదరాబాదుకు చెందిన శారద ఎడ్యుకేషన్ సొసైటీ అండ్ స్కై లైఫ్ ఫౌండేషన్ వారు హైదరాబాదు లోని బిర్లా మందిర్ ఆడిటోరియంలో నిన్న కార్యక్రమము ఏర్పాటు చేశారు.33 జిల్లాల నుండి టీచర్ ఎక్సలెన్స్ అవార్డుకు ఎన్నిక కాబడిన 50 మంది ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు . జమ్మికుంట మండలంలోని కోరపల్లి ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న గుడిమిల్ల బలరాం ఈ అవార్డుకు ఎంపికైన సందర్భంగా సొసైటీ చైర్మన్ డాక్టర్ పట్నం కమల మనోహర్ ముఖ్య అతిథులు టీచర్ ఎక్సలెన్స్ అవార్డును ప్రధానం చేస్తూ సన్మానించారు . అవార్డు అందుకున్న సందర్భంగా గుడిమిల్ల బలరాం ను జమ్మికుంట మండల విద్యాధికారిని శ్రీమతి మంతెన హేమలత కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎస్. సమ్మయ్య కోరపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంతం రాజిరెడ్డి ఉపాధ్యాయులు దెబ్బేట రవీందర్ ఎస్.కుమారి ఉపాధ్యాయుని ఉపాధ్యాలు అభినందించారు.

## ఉన్న పిడికెడు బిజెపి నాయకుల మధ్య అంతర్గత విభేదాలు

అత్యవసర సమావేశం నిర్వహించిన అడ్డ గూడూరు బిజెపి నాయకులు

షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి అక్టోబరు 21: యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు మండలంలో బిజెపి నాయకుల మధ్య అంతర్గత విభేదాలతో బిజెపి మండల ఉపాధ్యక్షుడు మద్ది నరేందర్ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో ప్రెస్ మీట్ నిర్వహించిన బిజెపి కిసాన్ మోర్చా మండల పార్టీ అధ్యక్షుడు ఏనుగు బీరుమల్లు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు సైదులు తుంగతుర్తి అసెంబ్లీ కో కన్వీనర్ కూరాకుల వెంకటేశ్వర్లు ను పదవుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. సొంత నిర్ణయాలు తీసుకుంటూ ఇష్టానుసారంగా స్టేట్ మెంట్ లు ఇచ్చుకుంటూ బిజెపి మోర్చా అధ్యక్షులను బూతు అధ్యక్షులను అగౌరవ పరుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు ఇమ్మానియేల్ మాజీ జిల్లా కార్యదర్శి లింగాల శ్యాంసుందర్ రెడ్డి మరాటి కుమార్,బూత్ అధ్యక్షులు వెంకటరెడ్డి, చింత యాదగిరి తుప్పతి మొల్కాపురి వెంకటయ్య గూండా రమేష్ రాములు నరసయ్య తదితరులు పాల్గొన్నారు

## రెజ్లింగ్ లో గోల్డ్ మెడల్ సాధించిన బోయిని అశ్విత్

షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి అక్టోబరు 21: రెజ్లింగ్ లో నర్సంపేట మాంటిస్సోరి (మాస్టర్ మైండ్) పాఠశాల కు చెందిన బోయిని అశ్విత్ గోల్డ్ మెడల్ సాధించారు. హనుమకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఆదివారం జరిగిన రెజ్లింగ్ "ఎస్ జిఎఫ్ఐ"అండర్ 17 బాలుర సెలక్షన్స్ నిర్వహించారు . అందులో నర్సంపేట మాంటిస్సోరి (మాస్టర్ మైండ్) పాఠశాల నుండి బోయిని అశ్విత్ 80 కేజీల విభాగంలో గోల్డ్ మెడల్ సాధించి రాష్ట్ర స్థాయికి సెలెక్ట్ అయ్యాడని పాఠశాల చైర్మన్ జగన్మోహన్ రెడ్డి తెలిపారు.వీరిని పాఠశాల ప్రిన్సిపాల్ పరమేశ్వర్ వ్యాయామ ఉపాధ్యాయులు విజేందర్ ఉపాధ్యాయ బృందం రేణుక తదితరులు క్రీడాకారులను అభినందించారు.

## మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ను కలిసి ఆశీస్సులు తీసుకున్న ఎమ్మెల్యే కెపి.వివేకానంద్...

షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి అక్టోబరు 21: కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి వివేకానంద పుట్టిన రోజు సందర్భంగా ఎర్రవెల్లి లోని వ్యవసాయ క్షేత్రంలో ఉన్న బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంభీర్ పూర్ రాజు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఉపాధ్యాయురాలుకు ఘన సన్మానం

షణ్ముఖ వెలుగు న్యూస్ మల్లాపూర్ ప్రతినిధి అక్టోబర్ 21 :మండలంలోని రత్నాపూర్ గ్రామానికి చెందిన సాదుల ప్రవళిక ఇటీవల తెలంగాణ రాష్ట్రం ప్రకటించిన ఉపాధ్యాయ ఫలితాల్లో నూతనంగా ఉద్యోగం సాధించి మల్లాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలకు ఉపాధ్యాయురాలుగా వచ్చినందున మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన సామాజిక వేత్త రుద్ర రాంప్రసాద్ పాఠశాలలో ఉపాధ్యాయురాలు ప్రవళిక ను శాలువా తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాంప్రసాద్ మాట్లాడుతూ పట్టుదలతో చదివి ఉపాధ్యాయ వృత్తిని ఎంచుకొని ఇదే మండలానికి ఉపాధ్యాయురాలుగా రావడం ఎంతో ఆనందకరమైన విషయమని ఇలా ప్రతి విద్యార్థిని విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శకుంతలా దేవి ఉపాధ్యాయులు రాజేందర్ గోవర్ధన్ దివ్య విద్యార్థిని విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## నూతనంగా నియమితులైన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం

షణ్ముఖ వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి అక్టోబరు 21 :వనపర్తి జిల్లా మదనాపురం మండలానికి నూతనంగా డీఎస్సీ 2024 ద్వారా నియమితులైన ఉపాధ్యాయులకు తపస్ మదనాపురం శాఖా ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఫారూక్ హుస్సేన్ మదనాపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మద్దిలేటి తపస్ జిల్లా రాష్ట్ర జిల్లా అధ్యక్షులు అమరేందర్ రెడ్డి తపస్ జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల కన్వీనర్ రామ్మోహన్ తపస్ మండల ప్రధాన కార్యదర్శి కిరణ్,జిల్లా కార్యదర్శులు వెంకటేష్ కృష్ణ ప్రసాద్ మహేందర్ గౌడ్ ఈశ్వర్ లాల్ మహిళా ఉపాధ్యాయులు భారతి శిరీష పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి

**రాచకొండ సీపి సుధీర్ బాబు**

**- అంబర్‌పేట సిఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ నిర్వహణ,రక్తదాన శిబిరం.**

**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి అక్టోబరు 21:** పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా రాచకొండ సీపి సుధీర్ బాబు ఐపిఎస్ అక్టోబరు 21న అంబర్‌పేట సిఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో పోలీసు అమరవీరుల స్మారక స్థూపానికి మరియు, పోలీసు అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా వేలాది మంది పోలీసులు విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయారని,21 అక్టోబర్,1959 లడఖ్‌లోని హాట్ స్ప్రింగ్స్ వద్ద చైనా సేనల ఆకస్మిక దాడిలో ప్రాణాలు అర్పించిన పది మంది సీఆర్‌పీఎఫ్ జవాన్ల స్మారకార్థం దేశవ్యాప్తంగా పోలీసు సంస్మరణ దినాన్ని జరుపుకుంటున్నారని గుర్తు చేశారు. ప్రతి సంవత్సరం సంస్మరణ దినాన్ని పోలీసు పతాక దినంగా పాటిస్తున్నామని సీపీ గుర్తు చేశారు. దేశాన్ని శాంతియుతంగా ఉంచేందుకు వేలాది మంది పోలీసులు తమ జీవితాలను అంకితం చేశారని గుర్తు చేశారు. రాచకొండ పోలీసుల సంక్షేమం కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు, పోలీసు సిబ్బందికి, వారి కుటుంబ ఆరోగ్య పరీక్షల శిబిరాలు తదితర అనేక భద్రతా చర్యలు చేపట్టామని, రక్తదాన శిబిరాలు నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. 2023 అక్టోబరు 21 నుంచి 27 వరకు రాచకొండ కమిషనరేట్ వ్యాప్తంగా పోలీసు పతాక దినాన్ని పురస్కరించుకుని రక్తదాన శిబిరాలు,వ్యాసరచన పోటీలు ఆన్ లైన్ ఓపెన్ హౌస్ ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిల్మ్ పోటీలు తదితర కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఇతర పౌరులు చురుకుగా పాల్గొనాలని సీపీ సూచించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి నల్గొండ జిల్లా యాదాద్రి జోన్ లోని10 మంది అమరుల కుటుంబ సభ్యులు, ఇబ్రహీంపట్నం డివిజన్ లోని ముగ్గురు కుటుంబ సభ్యులు హాజరై అమరులకు శ్రదంజలి ఘటించారు. అమరుల కుటుంబాలకు సీపీ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వారితో మమేకమై,యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పోలీసుల అత్యున్నత త్యాగాలను ప్రజలు గుర్తించాలని, సమాజాన్ని నేర రహితంగా ఉంచేందుకు పౌరులు సహకరించాలని సీపీ కోరారు. పోలీసు అమరవీరుల స్ఫూర్తితో రాచకొండ పరిధిలోని పోలీసు సిబ్బంది శాంతి భద్రతల పరిరక్షణ కోసం అంకిత భావంతో కృషి చేయాలని కమిషనర్ సూచించారు. ఈ సమావేశంలో యాదాద్రి డీసీపీ రాజేష్ చంద్ర ఐపీఎస్, మల్కాజ్గిరి డిసిపి పద్మజా ఐపీఎస్,ఎల్బీనగర్ డిసిపి ప్రవీణ్

# అమరులైన పోలీస్ కుటుంబాలకు రూ.కోటి పరిహారం

-మొదటిపేజీ తరువాయి

స్ఫూర్తిని నింపుతున్నాం..కె.ఎస్.వ్యాస్, పరదేశి నాయుడు, ఉమేష్ చంద్ర, కృష్ణ ప్రసాద్ లాంటి వందలాది మంది పోలీసు అధికారులు అమరులై శాంతి భద్రతలను కాపాడటంలో స్ఫూర్తిగా నిలిచారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడటంలో అమరులైన పోలీసులకు రాష్ట్రం ఘనమైన నివాళులు అర్పిస్తోంది..నేరగాళ్లు ఇప్పుడు సరికొత్త పద్ధతుల్లో వస్తున్నారు.. ఎస్ఐబీ, గ్రేహౌండ్స్ లాంటి సంస్థలను ఏర్పాటు చేసి మన రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలబడింది..దేశంలోని పోలీస్ వ్యవస్థ కు తెలంగాణ పోలీస్ ఆదర్శంగా నిలబడింది..సమాజంలో వచ్చే మార్పులను పోలీసులు నిశితంగా గమనించాలి.. సైబర్ క్రైమ్స్ లో చదువుకున్న వారే ఎక్కువగా మోసం చేస్తున్నారు..క్షణికమైన వాటి కోసం సైబర్ క్రైమ్స్ వలలో పడుతున్నారు..సైబర్ క్రైమ్స్ కట్టడిలో తెలంగాణ పోలీసుల కృషిని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అభినందించారు.పంజాబ్ లో యువత డ్రగ్స్ కు బానిస అయ్యారు.. ఆ రాష్ట్రం విపత్కర పరిస్థితులు ఎదుర్కొంటోంది.. తెలంగాణలో గత పదేళ్లలో గంజాయి, హెరాయిన్, కొకైన్ లాంటి డ్రగ్స్ వినియోగం బాగా పెరిగింది.. పక్క రాష్ట్రాల నుంచి గంజాయిని రాష్ట్రంలోకి తీసుకువస్తున్నారు.. తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో ను ఏర్పాటు చేసి డ్రగ్స్ ను నియంత్రించడానికి ప్రయత్నిస్తున్నాం..నార్కోటిక్ బ్యూరోకు కావాల్సిన అన్ని సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుంది..డ్రగ్స్ నియంత్రణకు పోలీసు శాఖ తీవ్ర కృషి చేస్తోంది..హైదరాబాద్ లో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంది..ట్రాఫిక్ నియంత్రణలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ను ఉపయోగించాలి..భావోద్వేగం, ఉన్మాదంతో కొందరు మందిరంపై దాడి చేయడం ద్వారా అలజడులు సృష్టిస్తున్నారన్నారు.తెలంగాణ ప్రజలు తెలివైన వారు..ఇలాంటి వాటి పైన అప్రమత్తంగా ఉండాలి.ముత్యాలమ్మ గుడి లో సంఘటన ఆందోళనకరం..వెంటనే నేరానికి పాల్పడిన వారిని అరెస్ట్ చేయడం ద్వారా ఎవరినీ ఉపేక్షించమనే సంకేతాలను పోలీసులు ఇచ్చారు.. నేరాలకు పాల్పడే వారిని తామే శిక్షించాలని కొందరు ప్రయత్నిస్తున్నారు..నేరాలకు పాల్పడే వారిని శిక్షించడానికి పోలీసులు సిద్ధంగా ఉన్నారు.. మొహర్రం, బక్రీద్, క్రిస్మస్, వినాయకచవితి, హనుమాన్ జయంతి వంటి ఉత్సవాల సమయంలో మౌలిక సదుపాయాలు లేకపోయినా పోలీసులు బాధ్యతలు నిర్వహిస్తున్నారన్నారు.జీతం కోసమే పోలీసులు ఉద్యోగాలు చేయడం లేదు.. శాంతిభద్రతలు తమ బాధ్యతగా భావించి పని చేస్తున్నారు..ఇటీవల జరిగిన పోలీస్ నియామకంలో ఉన్నత విద్య అభ్యసించిన వారు కానిస్టేబుల్, ఎస్.ఐలుగా చేరారు .. గొప్ప లక్ష్యం కోసం యువత పోలీస్ జాబ్స్ లో చేరుతున్నారు. శాంతిభద్రతలు కాపాడటంలో పోలీసుల కృషిని ప్రజలు గుర్తించాలి.. క్రిమినల్స్ తో ఫ్రెండ్లీ పోలీస్ ఉండొద్దు.. కఠినంగా ఉండాలి..బాదితులతోడ్లీగా డాలి..పోలీసులు ఆత్మగౌరవంతో తలెత్తుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోంది.. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ని 50 ఎకరాల్లో ప్రారంభించబోతున్నాం.విద్యతో పాటు స్పోర్ట్స్, గేమ్స్ ను ఇందులో ప్రవేశపెడతాం.. పోలీసు పిల్లల భవిష్యత్తు కు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుంది..ఒక్క శాతం కూడా తప్పు జరగకుండా పోలీసులు సమన్వయంతో వ్యవహరించాలి..పోలీసులు సహనం కోల్పోకుండా ఓపికతో పనిచేయాలి..విధి నిర్వాహణ లో అమరులైన వారి కుటుంబాలకు పరిహారాన్ని పెంచుతున్నాం.సీనియర్ ఐపిఎస్ అధికారి రాజీవ్ రతన్ చనిపోతే ఆయన కుమారుడికి నిబంధనలు సడలించి గ్రేడ్ టు మున్సిపల్ కమిషనర్ గా అవకాశం ఇచ్చాం..పోలీసులపైన నాకు ప్రత్యేక అభిమానం ఉంది.. ఆత్మగౌరవంతోబతుకుదాం..పోలీసులు గొప్పగా మాట్లాడుకునేలా పనిచేయాలి.. ఛీత్కరించుకునేలా మన పనులు ఉండొద్దు.ఉన్నతాధికారులు పోలీస్ సిబ్బందికి మౌలిక సదుపాయాలు కల్పించాలి...పోలీసుల గౌరవాన్ని పెంచేలా చర్యలు ఉండాలి..ఇతరులకు ఖాకీలు ఆదర్శంగా ఉండాలి..

**అమరులైన కానిస్టేబుల్, ఏఎస్సై కుటుంబాలకు రూ.కోటి పరిహారం :**

శాంతి భద్రతలు, నిఘా విషయంలో తెలంగాణ పోలీసుల పాత్ర కీలకమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని గోషామహల్ స్టేడియంలో నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశ భద్రత, ప్రజల రక్షణలో పోలీసుల పాత్ర ఎనలేనిదన్నారు. అమరులైన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని చెప్పారు. విధి నిర్వహణలో మరణించిన అధికారులను గుర్తు చేసుకోవడం అందరికీ స్ఫూర్తిదాయకమని చెప్పారు. అమరులైన కానిస్టేబుల్, ఏఎస్సై కుటుంబాలకు రూ.కోటి పరిహారం ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. అమరులైన ఎస్సై, సీఐ కుటుంబాలకు రూ.కోటి 25 లక్షలు.. డీఎస్పీ, ఏఎస్పీ కుటుంబాలకు రూ.కోటి 50 లక్షలు.. ఎస్పీ, ఐపీఎస్ కుటుంబాలకు రూ.2 కోట్ల పరిహారం ఇస్తామన్నారు. శాశ్వత అంగవైకల్యం పొందిన పోలీసులకు పరిహారం ఇస్తామని ప్రకటించారు.

"పోలీసు సిబ్బంది పట్ల నాకు ప్రత్యేక అభిమానం ఉంది. పోలీసులు, వారి కుటుంబాలు ఆత్మగౌరవంతో జీవించాలి. ఎవరి ముందో చేయి చాచే పరిస్థితి తెచ్చుకోవద్దని కోరుతున్నా. విమర్శలకు అవకాశం ఇవ్వొద్దని కోరుతున్నా. విధి నిర్వహణలో పోలీసులకు ఎలాంటి లోటు లేకుండా చర్యలు తీసుకుంటాం. వారి ఖర్చులు, ఇతర ఏర్పాట్లకు నిధులు కేటాయిస్తాం. నేరగాళ్లు సరికొత్త విధానాలతో ముందుకొస్తున్నారు. పెరుగుతున్న ఆధునిక సాంకేతికత ద్వారా నేరాలు చేస్తున్నారు. తెలంగాణ పోలీసుల విధానాలను ఇతర రాష్ట్రాలు పాటిస్తున్నాయి. మన ఫోరెన్సిక్ ల్యాబ్ అనేక రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోంది. మన సైబర్ క్రైమ్ విభాగం దేశంలోనే గొప్పదని కేంద్ర హోంశాఖ అభినందించింది. ఇవాళ డ్రగ్స్ మహమ్మారి యువతను పట్టిపీడిస్తోంది. డ్రగ్స్ వల్ల పంజాబ్ అనేక కష్టాలు ఎదుర్కొంటోంది. మాదకద్రవ్యాల వినియోగం రాష్ట్రంలో క్రమంగా పెరుగుతోంది. వీటి నివారణకు రాష్ట్రంలో టీజీన్యాబ్‌ను ఏర్పాటు చేశాం. ఏఐ పరిజ్ఞానంతో ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించేవారిని గుర్తిస్తున్నాం. నేరస్థులను కఠినంగా శిక్షించేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. శాంతిభద్రతలను చేతుల్లోకి తీసుకోవద్దని ప్రజలను కోరుతున్నాం. వివిధ పండుగలు ప్రశాంతంగా జరుపుకోవడంలో పోలీసుల సేవలు మరచిపోలేము. జీతం కోసం వారు పనిచేయడం లేదు. బాధ్యతాయుతంగా భావించి సేవలు అందిస్తున్నారు" అని రేవంత్‌రెడ్డి తెలిపారు.

అమర వీరులను స్మరించుకోవడం మన బాధ్యత: డీజీపీ జితేందర్

దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమర వీరులను స్మరించుకోవడం మన బాధ్యత అని డీజీపీ జితేందర్ అన్నారు. దేశ వ్యాప్తంగా ఈ ఏడాది 214 మంది పోలీసులు అమరులయ్యారని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ఒక పోలీసు అధికారి ప్రాణాలు కోల్పోయారని పేర్కొన్నారు. సైబర్ నేరాలను అరికట్టడంలో తెలంగాణ పోలీసు శాఖ ముందు వరుసలో ఉందని వివరించారు.

## జీవో 29, 46 తప్పని హైకోర్టులో రుజువు చేయిస్తాం

-మొదటిపేజీ తరువాయి

చేశారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. గ్రూప్-1 అభ్యర్థుల తరపున తమ పార్టీ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, దాసోజు శ్రవణ్.. పది మంది గ్రూప్-1 అభ్యర్థులతో కలిసి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తమ పిటిషన్ తరపున కపిల్ సిబల్ బలమైన వాదనలు వినిపించారు. పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించలేదు. ఇవాళ పరీక్ష ఉంది కాబట్టి.. ఈ సమయంలో ఆపడం కరెక్ట్ కాదు. గ్రూప్-1 అభ్యర్థులు దాఖలు చేసిన రిట్ పిటిషన్ మీద హైకోర్టు నిర్ణయం తీసుకునే వరకు ఫలితాలను ప్రకటించొద్దని ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. త్వరగా విచారణ జరిపి న్యాయం చేయాలని కూడా సుప్రీంకోర్టు చెప్పిందని కేటీఆర్ తెలిపారు.

**జీవో 29పై తాము జూన్, జులై నుంచి మొత్తుకుంటున్నాం..**

కేసీఆర్ నాయకత్వంలో జీవో 55 తీసుకొచ్చాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అభ్యర్థులకు న్యాయం జరగాలని జీవో 55 తెచ్చాం. ఓపెన్ కోటాలో కూడా రిజర్వ్‌డ్ వారికి అవకాశం కల్పించే విధంగా జీవో 55 తీసుకొచ్చాం. జీవో 29పై తాము జూన్, జులై నుంచి మొత్తుకుంటున్నాం. శాసనసభలో హరీశ్‌రావు మాట్లాడారు. ప్రెస్‌మీట్ పెట్టి ఆర్ఎస్పీ, దాసోజు శ్రవణ్ పలుమార్లు హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మూర?పు వైఖరి వల్ల గందరగోళాల మధ్య పరీక్ష నిర్వహించారని కేటీఆర్ ధ్వజమెత్తారు.

జీవో 29 రాజ్యాంగ విరుద్ధం..

563 పోస్టులకు 30 వేల మంది పోటీ పడుతున్నారు. వారం రోజుల పాటు పరీక్షలు రాయాలి. మనసులో ఎంతో ప్రశాంతత ఉండాలి. కానీ ఈ ప్రభుత్వం వారిని హింసించింది. కోర్టులో కేసు ఉంది.. తెగేదాకా ఆగండి అంటే కూడా కనికరించలేదు. జీవో 29 రాజ్యాంగ విరుద్ధమని చెప్పారు. కానీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. తెలుగు అకాడమీ పుస్తకాలు ప్రామాణికం కాదంటే మేం ఎక్కడ చావాలి అని అడిగారు. పరీక్షలు ఎలా రాయాలని అడిగారు. కొంచెం వాయిదా వేయండని అడిగారు. ధర్నా లు, దరఖాస్తులు పెట్టుకున్నారు. కానీ ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోంది. బలహీన వర్గాలను అణిచివేస్తోంది. జీవో 55కి తూట్లు పొడిచింది. తెలంగాణేతర పిల్లలకు ప్రయోజనం చేకూర్చేలా వ్యవహరిస్తోంది. హైకోర్టులో

## దేశంలో మహిళలకు రక్షణ కరువైంది

-మొదటిపేజీ తరువాయి

కోరారు. కొత్తగూడెంలో మహిళా ర్యాలీ కొత్త వెలుగులకు మార్గం కావాలని బృందా కారత్ సూచించారు. దేశంలో మైక్రో ఫైనాన్స్ ఇతర రుణ సంస్థల వేధింపులను కట్టడి చేసి మహిళలకు రక్షణ కల్పించాలని కోరారు. దేశంలో మహిళలపై అత్యాచారాలు పెరిగాయని అన్నారు. బాధితులకు న్యాయం సైతం అందటం లేదని, దోషులకు శిక్షలు నామమాత్రమేనని అన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడ్డాక మహిళలపై వివక్ష, రాజ్యాంగంపై దాడి, అధిక ధరలతో పెను భారమవుతోందని చెప్పారు. జమిలీ ఎన్నికలు కాదు, జనాభాలో సగం మహిళలు, 33 శాతం మహిళా రిజర్వేషన్ అమలు చేయాలని బృందా కారత్ కోరారు.

**మహాసభలకు కొత్తగూడెం పట్టణం ముస్తాబు...**

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా ) రాష్ట్ర నాలుగో మహాసభలకు భద్రాద్రి జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణం ముస్తాబైంది. పట్టణంలోని కొత్తగూడెం క్లబ్‌లో సోమవారం ఈ మహాసభలు. ప్రారంభమయ్యాయి.. ఈ సందర్భంగా ఐద్వా జెండాలు, తోరణాలతో కొత్తగూడెం పట్టణంలోని ప్రధాన కూడళ్లను అలంకరించారు. మహిళా ప్రదర్శన ప్రారంభమయ్యే పాత డిపో నుంచి విద్యానగర్ వరకు, బస్టాండ్ సెంటర్ నుంచి ప్రతినిధుల సభ జరిగే కొత్తగూడెం క్లబ్ వరకు జెండాలు, తోరణాలు, మహిళా అమరవీరుల ఫొటోలతో అలంకరణ చేశారు. స్ర్వస్ర

## దేశంలో మహిళలకు రక్షణ కరువైంది

-మొదటిపేజీ తరువాయి

కోరారు. కొత్తగూడెంలో మహిళా ర్యాలీ కొత్త వెలుగులకు మార్గం కావాలని బృందా కారత్ సూచించారు. దేశంలో మైక్రో ఫైనాన్స్ ఇతర రుణ సంస్థల వేధింపులను కట్టడి చేసి మహిళలకు రక్షణ కల్పించాలని కోరారు. దేశంలో మహిళలపై అత్యాచారాలు పెరిగాయని అన్నారు. బాధితులకు న్యాయం సైతం అందటం లేదని, దోషులకు శిక్షలు నామమాత్రమేనని అన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడ్డాక మహిళలపై వివక్ష, రాజ్యాంగంపై దాడి, అధిక ధరలతో పెను భారమవుతోందని చెప్పారు. జమిలీ ఎన్నికలు కాదు, జనాభాలో సగం మహిళలు, 33 శాతం మహిళా రిజర్వేషన్ అమలు చేయాలని బృందా కారత్ కోరారు.

**మహాసభలకు కొత్తగూడెం పట్టణం ముస్తాబు...**

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా ) రాష్ట్ర నాలుగో మహాసభలకు భద్రాద్రి జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణం ముస్తాబైంది. పట్టణంలోని కొత్తగూడెం క్లబ్‌లో సోమవారం ఈ మహాసభలు. ప్రారంభమయ్యాయి.. ఈ సందర్భంగా ఐద్వా జెండాలు, తోరణాలతో కొత్తగూడెం పట్టణంలోని ప్రధాన కూడళ్లను అలంకరించారు. మహిళా ప్రదర్శన ప్రారంభమయ్యే పాత డిపో నుంచి విద్యానగర్ వరకు, బస్టాండ్ సెంటర్ నుంచి ప్రతుల సభ జరిగే కొత్తగూడెం క్లబ్ వరకు జెండాలు, తోరణాలు, మహిళా అమరవీరుల ఫొటోలతో అలంకరణ చేశారు. ఈ మహాసభలకు తెలంగాణ వ్యాప్తంగా 600 మంది ప్రతినిధులు హాజరయ్యారని నిర్వాహకులు తెలిపారు. ఈ బహిరంగసభకు దేశవ్యాప్తంగా పలు మహిళా ఉద్యమాలకు నాయకత్వం వహించిన మాజీ రాజ్యసభ సభ్యురాలు బృందాకరత్, ఐద్వా జాతీయ అధ్యక్షురాలు పీకే. శ్రీమతి, ప్రధాన కార్యదర్శి మరియం, దావేలే వంటి ముఖ్యనేతలు విచ్చేశారు. ఇటీవలి కాలంలో దేశవ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న హింస, వేధింపులు, కేంద్ర ప్రభుత్వ మనువాద భావజాలానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటాలన్నింటినీ ఈ మహాసభల్లో నాయకులు ప్రజలకు వివరించారు. మహాసభల నిర్వహణ కోసం ఇప్పటికే ప్రజా సంఘాల నాయకులతో కమిటీలు ఏర్పాటు చేశారు. ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు ఈ మహాసభల విజయవంతానికి కృషి చేయాలని ఐద్వా నాయకులు కోరారు.

## కొత్త అధ్యక్షుడు ఎవరు

ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందనుకున్న పరిస్థితి నుంచి బీజేపీ 8 సీట్లకేపరిమితవడానికి కారణం ఏమిటి అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బీజేపీకి ఓటు వేయకపోవడానికి బాధ్యులు ఎవరో తేల్చాలని ?యనంటున్నారు. ఆయన ఎవరిని టార్గెట్ చేశారన్న చర్చ జరుగుతోంది. మరో నేత ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి బీజేపీ ఆఫీసులో కాకుండా ప్రెస్‌క్లబ్‌లో ప్రెస్‌మీట్ పెట్టారు. పార్టీ కార్యాలయం, అసెంబ్లీ ఎల్పీలో ఆయనకు చాన్స్ ఇవ్వలేదని అందుకే ప్రెస్ క్లబ్‌లో పెట్టారని చెబుతున్నారు. తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి కోసం ఈటల రాజేందర్, రఘునందన్ రావు, ఎంపీ అర్వింద్, డీకే అరుణ తదితరులు పోటీ పడుతున్నారు. అసెంబ్లీ ఎన్నికలు గడిచి దాదాపు 10 నెలలు అవుతున్నా కొత్త అధ్యక్షుడిని నియమించికపోవడంతో పార్టీల్లో స్తబ్దత ఏర్పడింది. ఏకాభిప్రాయం కుదరకనే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి నియామకం ఆలస్యం అవుతోంది. మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి పార్టీకి సమయం ఇవ్వడం సాధ్యం కావడం లేదని.. ఇది పార్టీకి ఇబ్బందిగా మారింది. పార్టీ నాయకత్వం మార్చే వరకు బీజేపీలో విభేదాలు ఆగే పరిస్థితి కనిపించడం లేదు.హైకమాండ్ కు చెందిన వ్యక్తులు పలుమార్లు తెలంగాణ పర్యటనకు వచ్చినా ఓ నాయకుడ్ని ఖరారు చేయలేకపోయారు. నిజానికి కేంద్ర మంత్రివర్గం ఏర్పాటు చేసిన తర్వాత ఇక ఈటల రాజేందర్ ను అధ్యక్షుడిగా ప్రకటించడానికి రంగం సిద్ధమైపోయిందని అనుకున్నారు. కానీ అదంతా తేలిక కాదని వెంటనే అర్థమైపోయింది. ఆయనకు వ్యతిరేకంగా బలమైన లాబీనే ఉందని స్పష్టమయింది. మల్కాజిగి టిక్కెట్ ఆయనకు రాకుండా చాలా మంది ప్రయత్నించారు. అయితే బీజేపీ పెద్దలతో ఉన్న సన్నిహిత సంబంధాలతో ఆయన టిక్కెట్ తెచ్చుకోగలిగారు. బీసీ సీఎం నినాదం కూడా ఈటలే ఇప్పించారని అంటారు. అంతగా తనపై నమ్మకం పెట్టుకున్న హైకమాండ్ .. తనకు చీఫ్ గా చాన్స్ ఇస్తుందనిఅనుకుంటున్నారు. కానీ పరిస్థితి అలా లేదు. అందుకే ఆయన బీజేపీ పేరుతో కార్యక్రమాలకు పిలుపునివ్వకుండా బీజేపీ ఎంపీగానే ప్రజల్లోకి వెళ్తున్నారు. మూసీ విషయంలో ఆయన సొంతంగానే పర్యటించారు. స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని అయినా త్వరలో అధ్యక్షుడ్ని నియమించాలని బీజేపీ క్యాడర్ కూడా కోరుకుంటోంది.

## ఆ నలుగురికి ఎన్నికలు పరీక్షే

**కరీంనగర్ :** లోక్‌సభ ఎన్నికల తరువాత.. తెలంగాణలో మరో ఎన్నిక రానుంది. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల వేడి మొదలైంది. ఇప్పటికే.. ముఖ్య నేతలు రంగంలోకి దిగారు. గెలిచే అభ్యర్థులపై దృష్టి పెట్టారు. ఈ ఎన్నికలను మూడు ప్రధాన పార్టీలకు అత్యంత కీలకంగా మారనున్నాయి. పార్టీలతో పాటు.. నలుగురు నేతలకు మాత్రం ఈ ఎన్నికలు సవాలుగా మారనున్నాయి. కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు.. ఫిబ్రవరి చివరి వారంలో జరగనున్నాయి. వచ్చే ఏడాది జనవరి మొదటి వారంలో ఎన్నికల నోటిఫికేషన్ రానుంది. పార్లమెంట్ ఎన్నికల తరువాత ఎన్నిక జరుగుతుండటంతో అన్ని పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. ఈ ఎన్నిక అధికార పార్టీ కాంగ్రెస్, ప్రతిపక్ష పార్టీలు బీఆర్ఎస్, బీజేపీకి అత్యంత కీలకంగా మారాయి నలుగురు కీలక నేతలకు ఈ ఎన్నికలు అత్యంత ప్రతిష్టాత్మకంగా మారనున్నాయి.. ప్రభుత్వంలో నెంబర్ 2 గా ఉండే మంత్రి శ్రీధర్ బాబు, ఎప్పుడు దూకుడుగా ఉండి ప్రతిపక్షాలపై ఫైర్ అయ్యే మరో మంత్రి పొన్నం ప్రభాకర్ తోపాటు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు, కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌కు ఈ ఎన్నికలు చాలా కీలకం. ఈ నలుగురు కూడా రాష్ట్రంలో కీలక నేతలుగా ఉన్నారు. దీంతో ఈ ఎన్నికపై ఇప్పటి నుంచే ఫోకస్ పెట్టారు.ఉత్తర తెలంగాణ జిల్లాలో ఎన్నికలు జరుగుతుండటంతో ఇక్కడ మూడు పార్టీలు బలంగా ఉన్నాయి. అధికార పార్టీ ఇక్కడ మెజారిటీ సీట్లు సాధించింది. అదే విధంగా బీఆర్ఎస్, బీజేపీ అసెంబ్లీ ఎన్నికల్లో గట్టి పోటీ ఇచ్చింది. బీజేపీ రాష్ట్రంలో 8 సీట్లు గెలిస్తే.. ఈ జిల్లాల నుంచే 7 చోట్ల విజయం సాధించింది. పార్లమెంట్ ఎన్నికల్లో మాత్రం.. బీజేపీదే పైచేయి సాధించింది. కరీంనగర్, మెదక్, నిజమాబాద్, ఆదిలాబాద్ ఎంపీ స్థానాలను కమలం పార్టీ గెల్చుకోగా, పెద్దపల్లి స్థానాన్ని కాంగ్రెస్ గెలుచుకుంది. బీఆర్ఎస్ గట్టి పోటీ ఇవ్వలేకపోయింది.ఇప్పుడు మారిన పరిస్థితిల్లో మరోసారి త్రిముఖ పోటీ ఏర్పడింది. మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ ఈ ఎన్నికలపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. పట్టభద్రుల ఓటర్ల నమోదు చేయించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిస్తున్నారు. కాంగ్రెస్ సానుభూతి పరులను ఓటరుగా నమోదు చేయాలని కోరుతున్నారు. ఈ నాలుగు జిల్లాలో ఇప్పటి నుంచే బలమైన నేత కోసం అన్వేషణ మొదలు పెట్టారు. ఈ నియోజకవర్గంలో ప్రతిపక్ష పార్టీలు బీఆర్ఎస్, బీజేపీ బలంగా ఉన్నాయి. ఈ రెండు పార్టీలను ఎలా ఎదుర్కోవాలనే దానిపై చర్చిస్తున్నారు. ఇప్పటికే ఇద్దరు, ముగ్గురు పేర్లను పరిశీలిస్తున్నట్లు సమాచారం. అయితే.. వాటిని బయటకు లీక్ చేయడం లేదు అధికారపార్టీ.ఇదిలావుంటే, బీఆర్ఎస్. పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క సీటును

## మెట్ పల్లి మార్కండేయ స్వామి దేవాలయంలో కళావరోహణ కార్యక్రమం

**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి అక్టోబరు 21:** మెట్ పల్లి పద్మశాలి పట్టణ అధ్యక్షులు ధ్యావన పల్లి రాజారాం ఆధ్వర్యంలో పద్మశాలి సంఘం భవనం శివ భక్త మార్కండేయ స్వామి దేవాలయ కళావరోహణ కార్యక్రమం సోమవారం విగ్రహ కళ అవరోహణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గణపతి పూజ మూలవిరాట్ విగ్రహములకు రుద్రాభిషేకము స్వస్తి పుణ్యాహవచనం, నవగ్రహ వాస్తు సహిత కుంభ కలశ ప్రతిష్ట మహోత్సవం నిర్వహించారు.అనంతరం బాల ఆలయ ప్రారంభోత్సవం మహా పూర్ణాహుతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు

## మతం కులం పుట్టిన తేదీ మార్చిన అవినీతి అధికారి ప్రభు వినయ్ ను కాపాడుతున్నదెవరు?

- ఆధారాలతో సహా ఫిర్యాధు చేసినా...చర్యలు తీసుకోవటానికి భయమెందుకు?
- అక్రమార్కులకు సహకరిస్తున్న ఎక్సైజ్ కమిషనర్
- ఆమ్యామ్యాలు తీసుకున్నారా...లాలూచీ పడ్డారా?
- రేపటిలోగా అతడిని సస్పెండ్ చేయాలి
- లేనిపక్షంలో హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేస్తాం
- బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్

**షణ్ముఖ వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి అక్టోబరు 21:** వనపర్తి ఎక్సైజ్ సూపరింటెండెంట్ ప్రభు వినయ్ అవినీతి అక్రమాలపై ఆధారాలతో సహా ఫిర్యాధు చేసినా కూడా అతడిపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా కాపాడుతున్నారని బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ అధికారులపై మండిపడ్డారు. సోమవారం నాంపల్లి లోని ఆబ్కారి భవన్ ముందు మీడియాతో రాచాల మాట్లాడుతూ ప్రభు వినయ్ కుమార్ గత 4 నెలల నుంచి విధులకు హాజరు కాకుండా హాజరు రిజిస్టర్ ఫైళ్లను ఇంటి వద్దకే తెప్పించుకుని సంతకాలు చేస్తూ జీతం తీసుకుంటున్నాడని వనపర్తి జిల్లా కలెక్టర్, ఎక్సైజ్ కమిషనర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ లకు ఫిర్యాదు చేసి 17 రోజులైనా ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోకుండా అతడిని ఎందుకు కాపాడుతున్నారో అర్థం కావడం లేదన్నారు. సర్వీసు రిజిస్టరు లో పదవ తరగతి సర్టిఫికేట్ ప్రకారం పుట్టినతేదీ 06.061964 వుందని,ఆధార్ కార్డులో మాత్రం ఉద్దేశపూర్వకంగానే తేది 06.06.1969 కి మార్చుకుని, చట్టవిరుద్ధంగా సర్వీస్ పొడిగించుకోవటంతో పాటు సీనియారిటీ లిస్టులో అక్రమాలకు పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ తతంగమంతా ప్రస్తుత ఎక్సైజ్ కమిషనర్ సహకారంతోనే జరిగిన్నట్టు తెలుస్తుందన్నారు. ప్రభు వినయ్ బిసి కులంలో పుట్టి క్రిష్టియన్ గా మారి ఉద్యోగంలో జాయిన్ అయ్యాడని, ఆ తరువాత క్రిస్టియానిటి మతం తీసుకున్న వారు తమ తమ కులానికి వెళ్ళటానికి అవకాశం కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఘర్ వాపసి స్కీం కింద బిసి కులం లోకి వెళ్లకుండా నిబంధనలకు విరుద్ధంగా ఎస్సి గా మార్చుకుని నిజమైన ఎస్సీ సోదరులకు అన్యాయం చేశాడన్న అరోపణలు కూడా అతనిపై ఉన్నాయన్నారు. ప్రభుత్వ ఉద్యోగి ఒకసారి విధుల్లో చేరాక అతడి కులం మార్చుకోవడం నిబంధనలకు విరుద్ధమన్నారు.రేపటిలోగా అతనిని సస్పెండ్ చేయడంతో పాటు నిజ నిర్ధారణ కమిటీ వేసి అతడి అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టాలని,లేనిపక్షంలో ఎల్లుండి హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేస్తామని అప్పుడు ఆయనతో పాటు ఆయనకు సహకరించిన వారి బండారం మొత్తం బట్ట బయలు అవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జెఎసి నాయకులు బడే సాబ్ రాఘవేందర్ గౌడ్ మ్యాదరి రాజు సాయిబాబా నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రూపు వన్ అభ్యర్థులకు అత్యంత కీలక సమయంలో అండగా వైఎస్ఆర్

**షణ్ముఖ వెలుగు ఘట్కేసర్ ప్రతినిధి అక్టోబరు 21:** నిన్నటి నుండి ప్రారంభమైన గ్రూపు వన్ పరీక్షల కొరకు హైదారాబాద్ కు తరలివచ్చిన అభ్యర్థులకు ఏనుగు సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో సౌకర్యాలను కల్పించడం జరిగింది. సంవత్సరాల తరబడి అనునిత్యం పుస్తకాలతో కుస్తీ పట్టి రాష్ట్ర అత్యున్నత ఉద్యోగాల కొరకు సన్నద్ధమై ఏడు రోజుల పాటు సాగనున్న పరీక్ష సమయంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి హైదారాబాద్ లో పరీక్ష కొరకు వచ్చే అభ్యర్థులకు మళ్ళీ భోజనం,వసతి విషయంలో ఇబ్బందులు పడాల్సిన అవసరం లేకుండా ప్రశాంత వాతావరణంలో వారు పరీక్షలు రాసేలా ఘట్కేసర్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్ రెడ్డి వైఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్ని వసతులు కల్పించి చదువులో కష్టం మీది మీకు కావాల్సిన అన్ని వసతులు కల్పించే బాధ్యత నాది అని ఆయన చేస్తున్న సహాయం పట్ల ముగ్ధులైన అభ్యర్థులు ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనిది

- పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం
- వీరులకు వందనం...అమరులైన పోలీసులకు ఘనంగా నివాళులు

**షణ్ముఖ వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి అక్టోబరు 21:** పోలీసు అమరవీరుల త్యాగాలు ఏనాటికి మరువలేనివని మదనాపురం మండల ఎస్సై శేఖర్ రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా మదనాపురం మండలం కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో మండల ఎస్సై శేఖర్ రెడ్డి సిబ్బందితో కలిసి అమరులైన పోలీసులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు అసాంఘిక శక్తులతో జరిపిన పోరులో అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు.పోలీసు అమర వీరుల త్యాగాలు భావి తరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు.ప్రజల సంరక్షణ కోసం పోలీస్ వ్యవస్థ నిరంతరం పనిచేస్తుందని శాంతిభద్రతల పరిరక్షణ తో పాటు దేశ అంతర్గత భద్రత ప్రజల రక్షణ,ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ఇలా ప్రతి సందర్భంలోనూ పోలీసు వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తుందన్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా వెంటనే స్పందించి ప్రజలకు ప్రత్యక్షంగా సేవలందించడంలో ఎల్లప్పుడు పోలీస్ శాఖ ముందుంటుందని అన్నారు.శాంతిభద్రతలు పటిష్టంగా ఉన్నప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని,మన రాష్ట్రం ఇంత అభివృద్ధి చెందడానికి పోలీస్ వ్యవస్థ పటిష్టంగా ఉండటమే ప్రధాన కారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఆరోగ్య భద్రత పథకాన్ని అమలు చేయండి

మంత్రి దామోదర రాజనర్సింహ తో టీయూడబ్ల్యూజే భేటీ

**షణ్ముఖ వెలుగు జగిత్యాల జిల్లా ప్రతినిధి అక్టోబరు 21:** గత ఐదేళ్ల నుండి రాష్ట్రంలో జర్నలిస్ట్స్ హెల్త్ స్కీం (జెహెచ్ ఎస్ ) సక్రమంగా అమలు కాక పోవడంతో జర్నలిస్టులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని వెంటనే అది అమలయ్యేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సి. దామోదర రాజనర్సింహా ను తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) కోరింది. మంగళవారం నాడు టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కే. విరాహత్ అలీ నేతృత్వంలో ప్రతినిధి బృందం బంజారా హిల్స్ లోని ఆరోగ్యశ్రీ కార్యాలయంలో మంత్రి దామోదర రాజనర్సింహా ను రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు ఆర్.వి.కర్ణన్ ను కలిసి జర్నలిస్టుల ఆరోగ్య పథకం అమలుపై చర్చించింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం, ప్రభుత్వ ఉద్యోగులు తో పాటు జర్నలిస్టులకు ఇజెహెచ్ ఎస్ పథకాన్ని ప్రవేశపెట్టి, హెల్త్ కార్డులు జారీ చేయగా, ఆ పథకం 2019వరకు సక్రమంగా పని చేసిందని విరాహత్ అలీ తెలిపారు. కారణాలు ఏమిటో తెలియదు కానీ గత ఐదేళ్లుగా వైద్యం కోసం జర్నలిస్టులు కార్పొరేట్ ఆసుపత్రులకెళ్తే హెల్త్ కార్డులను తిరస్కరిస్తున్నారని ఆయన మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఐదేళ్ల కాలంలో వివిధ ప్రమాదాలు కరోనా కాటు ఆయా వ్యాధులకు గురై రాష్ట్రంలో దాదాపు 300మంది జర్నలిస్టులు అకాల మరణానికి గురైనట్లు ఆయన తెలిపారు. పథకం అమలు కాక పోవడంతో పలువురు జర్నలిస్టులు అప్పులు చేసి చికిత్స పొందుతున్నట్లు ఆయన విచారం వ్యక్తం చేశారు. వెంటనే ఆరోగ్య పథకాన్ని పునరుద్దరించి జర్నలిస్టులకు ఆరోగ్య భద్రత కల్పించాలని మంత్రి దామోదర రాజా నర్సింహా ను కోరారు. మంత్రిని కలిసిన టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందంలో రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్కూరి రాములు రాష్ట్ర కార్యదర్శులు వరకాల యాదగిరి, కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి రాష్ట్ర కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి, హెల్త్ కమిటీ కన్వీనర్ ఏ.రాజేష్, హెచ్ యూ జె అధ్యక్షుడు శిగా శంకర్ గౌడ్ లు ఉన్నారు.

**త్వరలో ఉన్నత స్తాయి సమావేశం**
**-మంత్రి దామోదర రాజనర్సింహ**

ఆరోగ్య పథకం విషయంలో జర్నలిస్టులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వ ఉద్యోగుల తో పాటు జర్నలిస్టులకు ఆరోగ్య పథకాన్ని పటిష్టంగా అమలుచేసే విషయంలో త్వరలో శాఖా పరంగా ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించి చర్చిస్తామని టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందానికి మంత్రి దామోదర రాజనర్సింహ హామీ ఇచ్చారు.

ఈ పథకాన్ని ట్రస్ట్ ద్వారనైనా థర్డ్ పార్టీ ఏజెన్సీల ద్వారనైనా నిర్వహించేందుకు ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అధికారులతో సమావేశమై తదుపరి జర్నలిస్టు ఉద్యోగ సంఘాల బాధ్యులతో సమావేశం నిర్వహిస్తామని మంత్రి స్పష్టం చేశారు.

# జర్నలిస్టు సుదర్శన్ పై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

మెట్ పల్లి ప్రెస్ క్లబ్

**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి అక్టోబరు 21:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు లో జర్నలిస్ట్ సుదర్శన్ పై దాడి హత్యాయత్నం చేసిన దుండగులను అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని మెట్ పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా (టియూడబ్ల్యూజే ఐజేయు) అధ్యక్ష, కార్యదర్శులు ఆగ సురేష్, భూరం సంజీవ్ లు డిమాండ్ చేశారు. సుదర్శన్ పై దాడిని ఖండిస్తూ సోమవారం మెట్ పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా (టియూడబ్ల్యూజే ఐజేయు) ఆద్వర్యంలో పట్టణంలోని ఎస్సారెస్పీ కెనాల్ బ్రిడ్జి పై ధర్నా చేపట్టారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.జర్నలిస్టు పై దాడి చేసిన వారిని తక్షణమే అరెస్టు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దాడిలో పాల్గొన్నది ఏడుగురు అయితే ముగ్గురి నే అరెస్టు చేశారని మిగతా నిందితులను కూడా అరెస్టు చేయాలని కోరారు. ఈ మధ్య కాలంలో జర్నలిస్టులు ఎటువంటి కార్యకలాపాలకు పాల్పడ కపోయిన దురుద్దేశంతో కావాలనే కేసులు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధానంగా ఉంటూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తూ వార్తలు సేకరించేందుకు ఏ ప్రాంతానికి వెళ్లినా అడ్డగోలుగా కేసులు పెట్టి కక్షపూరితంగా వ్యవహరిస్తూ ప్రశ్నించే గొంతుకను నొక్కే ప్రయత్నాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.వర్కింగ్ జర్నలిస్టులపై ఎవరూ దాడి చేయకుండా బెదిరింపులకు పాల్పడకుండా కఠిన శిక్షలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై దాడులు జరగకుండా ప్రభుత్వం ప్రత్యేక చట్టాలను రూపొందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా గౌరవ అధ్యక్షుడు దాసం కిషన్ ఉపాధ్యక్షులు మాసుల ప్రవీణ్ మహ్మద్ అజీమ్ కోశాధికారి మక్సూద్, సంయుక్త కార్యదర్శి తరి రాజశేఖర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జోరిగేలా శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులు సాజిద్ సభ్యులు దీకొండ మురళీ పింజారీ శివ మహ్మద్ అఫ్రోజ్ అలల రాజేష్, బొల్లం రాజు హైమద్ సాగర్ మహేందర్ ముత్యాల రమేష్ యానం రాకేష్ షాహిద్ తదితరులు పాల్గొన్నారు.

# వాయనాడ్ ఉప ఎన్నిక కోసం.. 23న ప్రియాంక గాంధీ నామినేషన్

**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా తొలిసారి ఎన్నికల్లో పోటీ సిద్ధమయ్యారు. సోదరుడు రాహుల్ గాంధీ రాజీనామా చేసిన కేరళలోని వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నికకు ఈ నెల 23న నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో ప్రియాంక గాంధీ సోమవారం సమావేశమయ్యారు. ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. కాగా, కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే, ఆ పార్టీ అధినేత్రి, తల్లి సోనియా గాంధీ, సోదరుడు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ముఖ్యమంత్రులు, పార్టీ జాతీయ, రాష్ట్ర నాయకులు కూడా ప్రియాంక గాంధీ నామినేషన్ కార్యక్రమానికి హాజరవుతారని కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు జిల్లా కలెక్టర్ ఎదుట యూడీఎఫ్ అభ్యర్థిగా ఆమె నామినేషన్ దాఖలు చేస్తారని పేర్కొన్నారు. దీనికి ముందు ఉదయం 11 గంటలకు కల్పేట కొత్త బస్టాండ్ నుంచి కలెక్టరేట్ వరకు రాహుల్ గాంధీతో కలిసి ప్రియాంక గాంధీ రోడ్‌షో నిర్వహిస్తారని వెల్లడించారు. మరోవైపు 52 ఏళ్ల ప్రియాంక గాంధీ ఐదేళ్ల కిందట కాంగ్రెస్ క్రియాశీల రాజకీయాల్లోకి ప్రవేశించారు. అయితే వాయనాడ్ నుంచి తొలిసారి ఎన్నికల బరిలోకి దిగుతున్నారు. జమ్ముకశ్మీర్, హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైన కాంగ్రెస్ పార్టీ, ప్రియాంక గాంధీ విజయంతో దాని నుంచి బయటపడాలని, వయనాడ్ స్థానాన్ని నిలుపుకోవాలని భావిస్తున్నది.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com